# కరెంట్ అఫైర్స్ రౌండప్

## 2019 (జనవరి - జూన్)

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జనవరి నుంచి జూన్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.



నిన్నటి 'విద్య'తరువాయి ...

- 1258 బంతులతో ఆస్ట్రేలియాలో జరిగిన ఒక టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాట్స్‌మన్ ఎదుర్కొన్న అత్యధిక బంతుల (భారత జట్టు మాజీ కెప్టెన్ రాహుల్ ద్రావిడ్ 1203 బంతులు) రికార్డును అధిగమించిన క్రికెటర్? *– చతేశ్వర్ పుజారా*
- ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్‌ను గెలిచిన తొలి ఆసియా జట్టు ఏది? *– భారత్*
- లక్ష సీట్ల సామర్థ్యంతో ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం ఎక్కడ నిర్మితమవుతోంది? *– మొతేరా, అహ్మదాబాద్*
- బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని ఐక్యరాజ్య సమితి తొలిసారి అధికారికంగా వరల్డ్ బ్రెయిలీ డేను ఎప్పుడు నిర్వహించింది? *– జనవరి 4*
- సియాంగ్ నదిపై భారతదేశంలో 300 మీటర్ల పొడవైన సింగిల్ లేన్ స్టీల్ కేబుల్ సస్పెన్షన్ వంతెన ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది? *– అరుణాచల్ ప్రదేశ్*
- 'నేషనల్ కన్సల్టేషన్ ఆన్ చైల్డ్ ప్రొటెక్షన్' 2019, తొలి ఎడిషన్ ఎక్కడ నిర్వహించారు? *– న్యూఢిల్లీ*
- 140 క్యూసెక్కుల నీటిని అందించే 'గంగా జల్ ప్రాజెక్టు'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్కడ జాతికి అంకితం చేశారు? *– ఆగ్రా*
- కేంద్ర–రాష్ట్ర ఉమ్మడి పథకం – అధికారిక పోస్టర్‌లో ప్రధాన మంత్రి చిత్రాన్ని ఉపయోగించడం వల్ల 'ఆయుష్మాన్ భారత్ –ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన' నుంచి ఏ రాష్ట్రం వైదొలిగింది? *– పశ్చిమ్‌బంగ*
- ఉత్తరప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్‌తో పాటు ఏ రాష్ట్రం రేణుకాజీ డ్యామ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ కోసం ఒక ఒప్పందంపై సంతకం చేసింది? *– ఉత్తరాఖండ్*
- ఆకాశవాణి (ఆల్ ఇండియా రేడియో) నిర్వహించిన 64వ జాతీయ సింపోజియం (సర్వభాషా కవి సమ్మేళన్) 2019 జనవరి 10న ఎక్కడ జరిగింది? *– చెన్నై*
- సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ 2019, 25 వ ఎడిషన్ ఎక్కడ జరిగింది? *– ముంబై*
- స్వామి వివేకానంద 156వ జయంతిని పురస్కరించుకుని 33 అడుగుల ఎత్తైన కంచు విగ్రహాన్ని 2019 జనవరి 12న ఎక్కడ ఆవిష్కరించారు? *– రాంచీ, జార్ఖండ్*
- ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే 'ఒక కుటుంబం, ఒక ఉద్యోగం' పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది? *– సిక్కిం*
- గురుగోవింద్ సింగ్‌జీ 352వ జయంతిని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎంత విలువ ఉన్న నాణేన్ని విడుదల చేశారు? *– రూ.350*
- సాధారణ విభాగంలోని (జనరల్ కేటగిరి) ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం కోటాను 2019 జనవరి 14 నుంచి అమలు చేసిన తొలి రాష్ట్రం? *– గుజరాత్*
- 2019 జనవరి 15–18 వరకు పంటలకోత ఉత్సవం 'పొంగల్'ను ఏ రాష్ట్రంలో నిర్వహించారు? *– తమిళనాడు*
- పర్యాటక మంత్రిత్వ శాఖకు చెందిన స్వదేశ్ దర్శన్ పథకం 'డెవలప్‌మెంట్ ఆఫ్ స్పిరిచ్యువల్ సర్క్యూట్ – శ్రీ పద్మనాభస్వామి టెంపుల్– అరణ్‌ముల – శబరిమల'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్కడ ప్రారంభించారు? *– కేరళ*
- 'జై కిసాన్ రుణ ముక్తి యోజన' కింద రైతులకు రూ.50వేల వరకూ రుణమాఫీని ప్రారంభించిన రాష్ట్రం? *– మధ్యప్రదేశ్*
- 2019 జనవరి 15 నుంచి 55 రోజుల పాటు సాగే కుంభమేళా– 2019 ఎక్కడ ప్రారంభమైంది? *– ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్*
- అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల 'హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్'లో భారత్ ర్యాంక్ ? *– 79*
- బ్లూ ఎకానమీలోని బహుళ రంగాల సహకారాన్ని ప్రోత్సహించేందుకు, 'జాయింట్ టాస్క్‌ఫోర్స్ ఆన్ బ్లూ ఎకానమీ' ఏర్పాటుకు భారత్, ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది? *– నార్వే*
- తొలి భారత్–మధ్య ఆసియా సంభాషణ ఎక్కడ జరిగింది? *– సమర్‌ఖండ్, ఉజ్బెకిస్తాన్*
- తొలి భారత్–మధ్య ఆసియా సంభాషణలో భారత్, మరో 5 మధ్యఆసియా దేశాలు సంపూర్ణ శాంతి విధానానికి మద్దతును ఎక్కడ తెలిపాయి? *– ఆఫ్ఘనిస్తాన్*
- విదేశాంగ మంత్రిత్వశాఖ నిర్వహించిన మొదటి వార్షిక నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల ఫెలోషిప్ కార్యక్రమం ఎక్కడ జరిగింది? *– న్యూఢిల్లీ*
- 2019 జనవరి 14న చండీగఢ్‌లోని చండీ మందిర్‌లో ఇంబెక్స్ (IMBEX) 2018–2019లో ఏ దేశంతో కలిసి భారత్, ద్వైపాక్షిక సైనిక వ్యాయామంలో పాల్గొంది? *– మయన్మార్*
- దేశ నిల్వలను పెంచడానికి శ్రీలంకకు ఆర్బీఐ ఎంత రుణాన్ని ఇవ్వడానికి అంగీకరించింది? *– 400 మిలియన్ డాలర్లు*
- ఏ దేశ పాసర్‌గడ్ బ్యాంక్, వర్తక సంబంధ లావాదేవీలను సులభతరం చేయడానికి ముంబైలో శాఖలను తెరవడానికి ఆర్బీఐ ఆమోదం తెలిపింది? *– ఇరాన్*
- నెదర్లాండ్స్‌లోని ఇజ్మైదెన్ వద్ద వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఏ ఉక్కు కర్మాగారాన్ని 'మ్యానుఫ్యాక్చరింగ్ లైట్‌హౌసెస్' గా గుర్తించింది? *– టాటా స్టీల్ ప్లాంట్*
- నార్వే ప్రభుత్వ పెన్షన్ ఫండ్ గ్లోబల్, భారతదేశంలో ఎంతమేర పెట్టుబడులు పెట్టింది? *– 12 బిలియన్ డాలర్లు*
- ప్రైవేటు రంగానికి చెందిన ఐడీఎఫ్‌సీ (IDFC) బ్యాంక్, నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (NBFC) కేపిటల్ ఫస్ట్ బ్యాంక్‌తో విలీనం అయ్యింది. ఇప్పుడు దాని కొత్త పేరు? *– ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్*
- 2015లో ప్రారంభించిన పీఎంఎంవై (ప్రధాన్‌మంత్రి ముద్ర యోజన) కింద మొండి బకాయిలు ఎంత మేర పెరగడంతో ఆర్బీఐ హెచ్చరికలు జారీచేసింది? *– రూ.11వేల కోట్లు*
- పంజాబ్‌లోని ఫగ్వారాలో జరిగిన 106వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో 'ఎగ్జిబిటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డ్‌ను దక్కించుకున్న సంస్థ? *– డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్–డీఆర్‌డీఓ*
- గ్రీన్‌హౌస్ వాయువులను అరికట్టడానికి, నీటి అణువుల సహాయంతో స్ఫటిక రూపంలో కార్బన్ డైయాక్సైడ్‌ను బంధించడం ద్వారా 'అంతరిక్ష ఇంధనాన్ని' (space fuel) ఏ సంస్థ శాస్త్రవేత్తలు సృష్టించారు? *– ఐఐటీ–మద్రాస్*
- పీఎం2.5, పీఎం10 సాంద్రతను 20 నుంచి 30 శాతానికి తగ్గించాలని 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' (ఎన్‌సీఏపీ) జాతీయ స్థాయి లక్ష్యంగా ఏ సంవత్సరం వరకు పెట్టుకుంది? *– 2024*
- తొలి మానవ సహిత అంతరిక్షయానం 'గగన్‌యాన్'ను ఎప్పుడు ప్రారంభించనున్నట్లు ఇస్రో చైర్మన్ కె.శివన్ ప్రకటించారు? *– డిసెంబరు 2021*
- పౌరుల సహాయం, ట్రాఫిక్ నియంత్రణ కోసం చెన్నై ట్రాఫిక్ పోలీసులు ప్రారంభించిన రోడ్ సేఫ్టీ రోబో పేరు? *– రోడియో–ROADEO*
- రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ యాక్ట్ 1951, సెక్షన్ 126ను పరిశీలించడానికి కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన కమిటీ అధ్యక్షుడు ఎవరు? *– ఉమేశ్ సిన్హా*
- నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) చైర్మన్ పదవికి రాజీనామా చేసిందెవరు? *– అశోక్ చావ్లా*
- తొలి 'ఫిలిప్ కోట్లర్ ప్రెసిడెన్షియల్ అవార్డు'ను న్యూఢిల్లీలో అందుకున్నదెవరు? *– నరేంద్ర మోదీ*
- వెనిజులా అధ్యక్షుడిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిందెవరు? *– నికోలస్ మదురో*
- తైవాన్ కొత్త ప్రధానిగా ఎవరు నియమితులయ్యారు? *– సు–త్సెంగ్ ఛాంగ్*
- భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి 'హానరరీ ర్యాంక్ ఆఫ్ జనరల్ ఆఫ్ ఇండియన్ ఆర్మీ అవార్డు'ను అందుకున్న నేపాల్ చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్? *– జనరల్ పూర్ణ చంద్ర తాపా*
- ఒడిశాలోని కటక్‌లో పురుషుల విభాగంలో జరిగిన 80వ నేషనల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను తొమ్మిదోసారి గెలుచుకుని చరిత్ర సృష్టించిందెవరు? *– అచంట శరత్ కమల్*
- తన 65వ వికెట్ ద్వారా ఒక రంజీ ట్రోఫీ సీజన్‌లో అత్యధిక వికెట్లతో, 44 ఏళ్లుగా బిషన్ సింగ్ బేడీ పేరు మీద ఉన్న రికార్డును బద్దలుకొట్టిన క్రికెటర్? *– అశుతోష్ అమన్*
- వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 10వేల పరుగుల మైలురాయిని అందుకున్న ఐదో భారత క్రికెటర్ ఎవరు? *– ఎం.ఎస్. ధోని*
- 2019 జనవరి 11న రిటైర్మెంట్‌ను ప్రకటించిన బ్రిటన్‌కు చెందిన ఆండీ ముర్రే ఏ క్రీడకు సంబంధించిన వారు? *– టెన్నిస్*
- పదో 'ఇండియా రబ్బర్ ఎక్స్‌పో–2019'ను మూడు రోజుల పాటు ఎక్కడ నిర్వహించారు? *– ముంబై*
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ–ఇస్రో తొలి దఫా 'ఉన్నతి' కార్యక్రమాన్ని ఎక్కడ నిర్వహించింది? *– బెంగళూరు*
- మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రెండు రోజుల పాటు గాంధీయెన్ రిసర్జెన్స్ సమ్మిట్‌ను ఎక్కడ నిర్వహించారు? *– ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్*
- పెట్రోలియం కన్జర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్ నిర్వహించిన మెగా క్యాంపెయిన్ 'సాక్షమ్' 2019 ఎడిషన్‌ను ఎక్కడ ప్రారంభించారు? *– న్యూఢిల్లీ*
- కేంద్ర బడ్జెట్ ప్రాముఖ్యత, దాని తయారీ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ 'నో యువర్ బడ్జెట్' సిరీస్‌ను ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రారంభించింది? *– ట్విట్టర్*
- జార్ఖండ్, గుజరాత్ తర్వాత ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్‌ను ఆమోదించిన మూడో రాష్ట్రం ఏది? *– ఉత్తరప్రదేశ్*
- జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ రూ.1000 కోట్లను మంజూరు చేస్తున్న సస్టైనబుల్ కాచ్మెంట్ ఫారెస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది? *– త్రిపుర*
- తమిళనాడులోని కోయంబత్తూర్ తర్వాత భారతదేశ రక్షణ ఆవిష్కరణ రెండో కేంద్రంగా ఆవిర్భవించనున్న ప్రదేశం? *– నాసిక్*
- ఆసియాన్–భారత్ పర్యాటక శాఖ మంత్రుల 7వ సమావేశం ఎక్కడ జరిగింది? *– హా లాంగ్ సిటీ, వియత్నాం*
- వందేళ్ల భారత చలనచిత్ర చరిత్రను ఆవిష్కరించే నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ సినిమాను ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడ ప్రారంభించారు? *– ముంబై*
- చిపు నదిపై 426 మీటర్ల పొడవైన డిఫో వంతెనను రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు? *– అరుణాచల్‌ప్రదేశ్*
- భూగోళ, ఉపగ్రహ ప్రసారాలపై 25వ అంతర్జాతీయ సమావేశం, ప్రదర్శన – బీఈఎస్ ఎక్స్‌పో 2019 ఎక్కడ జరిగింది? *– న్యూఢిల్లీ*
- భారత నావికాదళం – మొత్తం బలాన్ని పరిపుష్టం చేయడానికి మూడు నావెల్ ఎయిర్ స్క్వాడ్రన్స్‌ను గుజరాత్‌తో సహా ఎక్కడ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది? *– తమిళనాడు*
- 'ఎన్విజనింగ్ ఆగ్రో సొల్యూషన్స్ ఫర్ స్మార్ట్ అండ్ సస్టైనబుల్ అగ్రికల్చర్' పై అగ్రి–విజన్ 2019 అనే సదస్సు జనవరి 17, 18 తేదీల్లో ఎక్కడ జరిగింది? *– హైదరాబాద్*
- 'గ్లోబల్ ట్రేడ్ షో'ను ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడ ప్రారంభించారు? *– గాంధీనగర్, గుజరాత్*
- గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 2019 జనవరి 18 నుంచి 20 తేదీ వరకూ జరిగిన 'వైబ్రెంట్ గుజరాత్ సమ్మిట్' 9వ ఎడిషన్ నేపథ్యం? *– నవభారత నిర్మాణం*
- 3038 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే తమిళనాడు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ వరుస పథకాలను రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్కడ ప్రారంభించారు? *– తిరుచిరపల్లి*
- నావల్ సైన్స్ – టెక్నాలజీ లేబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్) – అకాడెమియా మీట్ (నామ్–2019) ను ఎక్కడ నిర్వహించింది? *– విశాఖపట్నం*
- ఫ్లెమింగో ఉత్సవం నిర్వహించిన పులికాట్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది? *– ఆంధ్రప్రదేశ్*
- పక్కే పగా హార్న్‌బిల్ ఫెస్టివల్ (పీపీహెచ్ఎఫ్)ను రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిన రాష్ట్రం? *– అరుణాచల్ ప్రదేశ్*
- 2017–18 ఆర్థిక సంవత్సరానికి క్రిసిల్ ప్రచురించిన నివేదిక ప్రకారం జీఎస్‌డీపీ పరంగా 11.3% వృద్ధి రేటుతో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం? *– బిహార్*
- సుభాశ్ చంద్రబోస్ 122వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సుభాశ్ చంద్రబోస్ మ్యూజియాన్ని ఎక్కడ ప్రారంభించారు? *– ఢిల్లీ*
- వీసా ఏర్పాట్లను సులభతరం చేసేందుకు ఏ దేశంతో ఒప్పందానికి కేంద్ర మంత్రివర్గం ఎక్స్–పోస్ట్ ఫ్యాక్టో ఆమోదం తెలిపింది? *– మాల్దీవులు*
- చైనాతో పాటు 134 అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి గ్రూప్ ఆఫ్ 77 చైర్మన్‌షిప్ తీసుకున్న దేశం? *– పాలస్తీనా*
- యునెస్కో 2020 సంవత్సరానికి వరల్డ్ కేపిటల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌గా ఏ నగరాన్ని పేర్కొంది? *– రియో డి జెనిరో, బ్రెజిల్*
- అరబ్ ఎకనమిక్ అండ్ సోషల్ డెవలప్‌మెంట్ సమ్మిట్ ఎక్కడ జరిగింది? *– బీరూట్, లెబనాన్*
- భారత్, జపాన్ తీరప్రాంత రక్షక దళాలు తీర ప్రాంత విపత్తు, శోధన, రక్షణ వ్యాయామాల్ని ఎక్కడ నిర్వహించాయి? *– యెకోహామా, జపాన్*
- బ్లూమ్‌బర్గ్ 2019 ఇన్నోవేటివ్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని అత్యంత వినూత్న దేశాల జాబితాలో భారత్ ర్యాంక్ ఎంత? *– 54*
- ఎక్స్‌పోర్ట్ – ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎగ్జిమ్ బ్యాంక్) తన వ్యాపారాన్ని విస్తరించడానికి కేంద్ర మంత్రి వర్గం ఎంతమేర రీకేపిటలైజేషన్‌కు ఆమోదం తెలిపింది? *– రూ.6వేల కోట్లు*
- ఆదాయ పన్ను శాఖ 'ఇంటిగ్రేటెడ్ ఇ–ఫైలింగ్ అండ్ సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ 2.0 ప్రాజెక్టు'ను ఏ కంపెనీ అమలు చేయనుంది? *– ఇన్ఫోసిస్*
- బహిరంగ మార్కెట్ కార్యకలాపాల (ఓఎంవో) ద్వారా లిక్విడిటీని పెంచేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) ఎంత నగదును చలామణిలోకి తేనుంది? *– రూ. 10వేల కోట్లు*

మిగతా రేపటి 'విద్య'లో... →